## కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

### రిక్షాలోంచి... దిగానో... లేదో... వీధరుగుమీద ప్రకాశం బావే కన్పించాడు.



ఆకాశంలోకి చూస్తూ... చుట్టూ ఉన్నవాళ్లతో ఏదో అంటున్నాడు... నన్ను చూడంగానే గభాల్న ఎదురొచ్చి కౌగిలించుకున్నంత పన్చేసి "రావోయ్ శివ... ఎన్నాళ్లకెన్నాళ్లకి. .." అంటూనే చేతిలోని సూట్‌కేసందుకొని ఇంట్లోకి దారితీశాడు...

ఎదురొచ్చిన సుశీలక్క చెవిలో గొణికింది చిన్నగా "ఇంత ప్రేమ చూపిస్తున్నాడు... రాత్రికేవన్నా పైసలు కావాలేమో... జాగ్రత్తరోయ్..." నవ్వొచ్చింది నాకు...! స్నానం కానిచ్చి గదిలోకెళ్ళి కూర్చున్నాను...

"మావయ్యా... కాఫీ" శాంతి గొంతు...

"ఎగ్జామ్స్ బాగా రాశావా...?" తలెత్తకుండానే అడిగాను...

"బాగానే రాశాను..." చిన్నగా అంది...

"సర్లే... అక్కడ పెట్టేసి వెళ్లు..." తల తిప్పకుండానే అన్నాను... వెళ్లిపోయినట్టుగా దూరమైన అడుగుల శబ్దం... 'ఉఫ్...' రిలీఫ్‌గా అన్పించింది... అసలు నేనిక్కడకి ఎక్కువగా రాకపోవడానికి కారణం శాంతి... వొచ్చినప్పుడల్లా అడుగుతారు అక్కా... బావ... 'శాంతిని చేసుకోవ్రటూ...' అనేసి... దానికి నా జవాబు ఇప్పుడే కాదు... ఇంకొన్నాళ్ల పొయ్యాక...' అని.

కానీ అసలు కారణమంటూ వేరే ఉంది... శాంతికి చిన్నప్పుడే పోలియొవచ్చి వో చెయ్యి చచ్చుబడిపోయింది... ఆ చేయిని పైకి లేపలేదు... ఏ పనీ సరిగ్గా చేయలేదు... నేను కాబోయే పెళ్లాం మీద కాసిన్నో... కూసిన్నో ఆశలు పెంచుకున్న వాణ్ణి... శాంతిని చేస్కోవడం సుతారం ఇష్టం లేదు నాకు... అందుకే ఈ వాటేయడాలూ.... ఈ రాకపోవడాలూనూ...!



"మావయ్యా... భోజనానికొస్తావా? అమ్మ రమ్మంటోంది..." గుమ్మం అవతల్నుంచే శాంతి గొంతు విన్పించింది.

"వొస్తున్నా..." అంటూనే వంటగది కేసి నడిచాను....

"శివా... మీ బావని కూడా పిలవరా... అర్గుగు మీన్నుంచి రాటంలేదు..." విసుగ్గా అంది సుశీలక్క....

ఇంటిముందరకెళ్లాను... మావూళే... భారద్దేశంలో బతుకులున్నాయ్ మాశావూ... అవేనయ్యా... మిడిల్ క్లాస్ బతుకులు... ఎందుకయ్యా... ఛస్తే పోలా... జీవితాన్నెప్పుడూ ఒకే కోణం నుంచి మూసే బావ మాటలివి.

"అసలొక విష్యం ఉంది మాశావూ... డబ్బు సంపాయించడంకన్నా తేలికైన పని ప్రపంచంలో ఇంకేది లేదయ్యా..." నిర్విలాసంగా అంటోన్న బావని మూస్తూ మెటికలు విరిచి మూతిని తిప్పింది సుశీలక్క....

"హిమాలయాల్లోకి వెళ్లాలనుందయ్యా... ఏ చెట్టుకిందో కూచొని... ఆకులో... గడ్డో... తినేసి బతుకొచ్చు" అన్నీ సంబంధంలేని... పొంతన కుదర్ని మాటలే...

"ఆ ఆకులే కోసి ఉంచాను... రండి తిందురుగాని..." వెక్కిరింపుగా అంది సుశీలక్క....

"ఇదిగో యిక్కడయిబట్టే నా బతుకిట్లా తయారైంది..." అరుగుమేపూ... ఆకాశంవైపూ ఓసారి విరక్తిగా మూసి లోపలికి నడిచాడు బావ... నవ్వుకొంటూ నేనూ లోపలికెళ్లాను... వస్తాం. ముందు కూచున్నాడో... లేదో..." శాంతిని చేస్కోవట్లా... ఇప్పటికైనా..." గొంతు మార్చి అడిగాడు బావ...

"అసలు... శాంతి..." అంటూనే తలెత్తిమూశాను... గుమ్మానికి నడువాన్నుకొని నావేపే కళ్లార్పకుండా మూస్తోంది.పాలమారినట్టయ్యి మంచినీళ్ళు తాగేసి ఇంకేం మాట్లాడకుండా గబగబా తినేసి లేచిపోయాను... వెనకాల్నుండి శాంతి మూపులు గుచ్చుకొంటున్నట్టు అన్పించింది నాకు...

రాత్రి పడుకోబోయే ముందు నా గదిలో కొచ్చింది శాంతి..

"వాళ్ల మాటల్నేవీ మనసులో పెట్టుకోకు మావయ్యా.. ఎప్పుడూ ఉండేవేగా..." ఆ ఒక్క మాటా అనేసి వెళ్లిపోయింది...కాస్సేపు బాధగా అన్పించింది శాంతిని మూసి... శాంతి అందంగానే ఉంటుంది. కళ్లూ... చెంపలూ... మెడా... అన్నీ ఆరోగ్యంగా మెరుస్తూనే ఉంటాయ్ ... ఆ చెయ్యే నాకు వొంకీలు తిరిగిన పాములా అన్పించి గుండె కొట్టుకోవడం మానేస్తుంది... తల విదిల్చి నిద్రలోకి జారిపోయానెప్పటికో...!

శివ... శివా ప్లీజ్ శివా... తోటల్లోకి వెళ్దాం... రావా...?" నసపెడ్తోంది గిరిజ... వదేళ్లుంటాయేమో... దానికి తెలివా చ్చిందగ్గర్నుంచి అట్లాగే పిలుస్తుంది..." చిన్నా లేదూ... పెద్దా లేదూ... పెంకిదాన్లా తయారయ్యింది... కసురుకొంది సుశీలక్క..

'పోన్లే... దానికేం తెల్సని...' వెనకేసుకొచ్చాను... ఇద్దరం తోటల వేపు నడిచాం... శివా... శాంతక్క కూడా వొస్తోంది... వెనకాలే... గుసగుసగా అంది గిరిజ.

"రానీ... మనం వెళ్దాం..." గబగబా నడిచాను... మామిడితోట్లోకి వెళ్లాం... కాస్సేపటికి శాంతి వొచ్చింది... శివా... నేను చెరకురసాల తెస్తున్నానోచ్... రివ్వున దూసుకుపోయింది గిరిజ.



## సారీ

డాక్టర్ సంతోషంగా చెప్తున్నాడు.

"కంగ్రాచ్యులేషన్స్. మిసెస్ శాంతా గుడ్ న్యూస్."

"డాక్టర్. నేను ఇంకా మిస్‌నే" గుర్తుచేసింది.

"ఓ సారీ మిస్ ... న్యూస్—" విచారంగా ...

మేం కూచున్న చెట్టుకొమ్మల్లోకి మూస్తూ "ఆ కాయెంత బావుందో" అప్రయత్నంగా అన్నాను... అయితే కోసిస్తానుండు మావయ్యా... వొద్దంటున్నా వినకుండా కర్రల్తో చేసిన స్టూల్‌లాంటిదాన్నెక్కి ఒక్క చేత్తోనే కోయడానికి ప్రయత్నించింది శాంతి.. కొయ్యబోతూనే... బాలెన్స్ తప్పి పడబోయింది.. అంతే... గభాల్న వెళ్లి పట్టుకున్నాను... నా చేతుల్లో పువ్వులా వొదిగిపోయింది శాంతి... ఆడవాళ్ల స్పర్శ కొత్తేమీ కాకపోయినా... ఇప్పటి దగ్గరితనంలోని స్పర్శని దగ్గరిగా శాంతిని హత్తుకున్నా... ఈ స్పర్శ గుండెల్లో గుబులు పుట్టించి కళ్లల్ని వెడెక్కిస్తోంది..

"ఇదేంటి... నేను మొన్న చూసిన సిన్మాలోలా మీరు కూడా ఒకర్నొకరు అట్లాగే పట్టుకొని ఉండిపోయారూ..." గిరిజ మాటలకి... ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను... శాంతి ముఖ్య కొమ్మ ఎర్రబారిపోయింది... ఏమ్యాట్లాడకుండా గబగబా వెళ్లిపోయింది.

"శాంతక్కకి కోపం వొచ్చిందేమో... ఏమైందేవిటి...?" అడిగింది గిరిజ.

"కొట్టాననే..." అన్యమనస్కంగా అన్నాను.

"అమ్మోవ్.. శాంతక్కని కొట్టాడే.." అరుచుకుంటూ పరిగెత్తింది గిరిజ... 'ఏం ... అంటూ ఏదో సర్ది చెప్పింది ... పేలవంగా నో నవ్వు నవ్వి ... మూశాను... తలదించుకొంది ... టైం చూస్కొని అడిగాను... ...?' అనేసి

"క్షమించడమేమిటి మా... ఏం జరిగిందని..." తేలిగ్గా ... శాంతి...

ఆ రాత్రి నాకు నిద్రలేదు... తి... నా చేతుల్లో ఒదిగిపోయిన ... పొన్నాగ స్పర్శ నన్ను నిద్రపోనివ్వ... .. శాంతోపాటే హాయిగానున్న ...



# షామిలీ


బేబీ శాలిని అందర్నీ ఎంత ఆశ్చర్యపరిచిందో అంతకంటే ఎక్కువ ఆకట్టుకుంటోంది ఇప్పుడు బేబీ షామిలీ.


శాలిని చెల్లెలే అయిన షామిలీ 'అంజలి' సినిమాతో మరింత బిజీ అయిపోయింది. ఎంత బిజీ అంటే ఓ నిర్మాత షామిలీ కాల్‌షీట్స్ కోసమని అర్జెంటుగా తీయాల్సిన సినిమాని అర్నెల్లు వాయిదా వేసుకున్నాట్ట.

ఈ వండర్ గర్ల్ 'దుర్గ' అనే తమిళ చిత్రంలో ద్విపాత్రాభినయం కూడా చేసేసింది. ఈ సినిమా తెలుగులోకి 'లక్ష్మీదుర్గ' పేరుతో డబ్ అవుతోంది.

ఇప్పుడు షామిలీ లక్ష రూపాయల వరకూ డిమాండ్ చేసే పరిస్థితిలో ఉందట!

—టి.వి.జగన్మోహన్ రావ్





## కంప్లయింట్

డాక్టర్ చిదానందం కంప్లయింట్స్ నోట్ చేసుకుంటూ—

''ఇంకా చెప్పమ్మా—''

''బీపి, ఆయాసం, కళ్ళు తిరగటం, వొళ్ళు తూలటం, గుండెదడ, కళ్ళు వాపు—''

''మీ వయసమ్మా?''

''ఆ. జస్ట్ ఇరవై రెండు—''

''హో గాడ్. 'మతిమరుపుకూడా' ఉంది—'' నోట్ చేసుకుంటూ పైకే అనేశాడు.

—ఆరెల్లెల్

గుర్తొచ్చినయ్... వొరేయ్ శివా... నువ్ మొగాడివేనా...? నాకు సమఝైతలేదు... ఒక పోర్నన్నా 'లవ్' జేసినవ్‌రా...! పోనీ... ఒక్క పోరన్నా నిన్ను 'లవ్' చేసిందిరా!! థూ... నీ యవ్వ... నీ బతుకెందుకురా...!' తెలంగాణా యాసలో చెడామడా దులిపేశాడు వాడు... నేను సెలవులకొచ్చేప్పుడూ దాదాపు ఇవే మాటలన్నాడు...

ఆ రాత్రి సగం మెలుకువతోనే గడిచిపోయింది...

* * *

''రాత్రి నిద్రపట్లేదా మావయ్యా... కళ్ళెర్రగా ఉన్నాయ్...'' కాఫీ అందిస్తూ అడిగింది శాంతి...

''నువ్ నిద్ర పోనిస్తేగా...'' నా గొంతు వొణికింది తెలీకుండానే... కళ్ల చివర్నుంచి చూస్తూ నవ్వింది శాంతి... మనిషి రక్తాన్ని రుచి చూసిన జంతువు మళ్లీ అవకాశం కోసం చూసినట్టు... నేనూ... శాంతి ఒక్కర్తి దొరికే పరిస్థితుల కోసం ఎదుర్చూడ్డం మొదలేశాను... చాలా వొచ్చాయ్ అవకాశాలు... వాటన్నిట్నీ నాకనువుగా మార్చుకొన్నాన్నేను...

''శాంతీ... ఇన్నాళ్లూ నేను ఈ ప్రపంచానికి వ్యర్థుణ్ణయిపోయాను'' అన్నప్పుడు... అవునా...? ఇంతలేసి కళ్లతో అమాయకంగా చూసింది శాంతి... కాస్తే... కూస్తే... 'కవిత్వాన్ని' వంటబట్టించుకొన్నవాణ్ణి కావడం మూలానా... నా రాతలన్నీ శాంతిమీద ప్రయోగించాను.. చేతల్ని కూడా...! నేనెప్పుడూ నీ ఆలోచనల్తో దహించబడ్తూనే ఉంటాను... అన్నప్పుడు అర్థం కానట్టు చూసింది... 'నా గదిలో నేను... నా మదిలో నువ్వు ఇద్దరం సమాంతర రేఖల్లా మిగిలిపోతాం' అన్నప్పుడు... అందంగా నవ్వింది...! నవ్వి... నవ్వి... ఆప్యాయంగా మీదకు తీసుకొంది... నా తల్లోకి వేళ్ళ పోనిచ్చి మెల్లిగా నిమిరింది... నా ప్రేమకి మురిసిపోయి దేనికీ అడ్డు చెప్పలేదు/ తను... ఫలితం... మంచులాంటి యవ్వనం మెల్లిగా కరిగిపోయింది...

నేను వెళ్లిపోయే రోజు... నా భుజమ్మీద తలాన్చి ఏడుస్తూ అడిగింది... మళ్లీ ఎప్పుడొస్తావ్... మావయ్యా 'తొందర్లో..' వొచ్చేశాను కాలేజీకి...

వచ్చిన కొన్నాళ్లకి ఉత్తరం రాశను... అమృతాన్ని పంచిన రాత్రపుదు.. నిశ్శబ్దపు రోదనల్ని కళ్లమీద పరుస్తోంది... అని రాస్తే... నిజమేనా? అంటూ తిరిగి ప్రశ్నిస్తూ ఉత్తరం రాసింది శాంతి... ఎన్నాళ్లో ఉండలేకపోయాను... అదీగాక.. శాంతి దగ్గర్నుంచి ఉత్తరాలేవీ లేవ్... వెంటనే అన్నీ సర్దుకొని శాంతి దగ్గరకెళ్లాను... వెళ్తున్నప్పుడు నా దోస్తులంతా నిలేశారు... ఏవిటీ సంగతని... చెప్పేశాను... ఇన్నాళ్లకి బాగుపడ్డావన్న మాట... పోన్లే ముందు జాగ్రత్తగా ఇవి తీసుకెళ్లు. ఏదో పొట్లాన్ని అందించాడు సురేష్... విప్పి చూడకుండానే ఊరెళ్లిపోయాను... నేను వెళ్లేసరికి ఇంట్లో ఎవరూ లేరు... శాంతి తప్ప...! శాంతిని చూసి ఆశ్చర్యపోయాను... వారం రోజుల్నుంచి జ్వరం... అంతే'' నన్ను చూసిన సంతోషంలో మంచం మీంచి లేచి చురుగ్గా తిరిగింది శాంతి... మళ్లీ నేనున్న రోజులు మంచుపర్వతంలా కరిగిపోతూనే ఉంది... నాలుగైదు రోజులుండి వొచ్చేశాను...

నేనొచ్చాక నో నెల్రోజులకనుకుంటూ 'అర్జంట్‌గా రమ్మంటూ..' ఉత్తరం రాసింది సుశీలక్క... గాభరాగానే వెళ్లాను... కాస్త ముభావంగా కన్పించారు అక్కా... బావ...! శాంతి భయం... భయంగా... చూస్తూ... తప్పుకు తిరుగుతోంది... నో గంటయ్యాక భళ్లున బద్దలయ్యింది నిశ్శబ్దం...'' శాంతిని ఏం చేద్దామనుకొంటున్నావ్...?'' సూటిగా అడిగింది సుశీలక్క.

''అంటే...?'' అర్థంకాక ఆగిపోయాను...

''దానికిప్పుడు రెండోనెల... అదే ఏం చేద్దామనుకొంటున్నావ్...!'' నా గుండె హఠాత్తుగా ఆగిపోయినట్టన్పించింది... కాస్సేపయ్యాక... నెమ్మదిగా అన్నాను...'' జరిగిందాంట్లో నా ప్రమేయం ఏవీ లేదు...'' శాంతివేపు చురుగ్గా చూశాను... నాకు తెలుసు శాంతి నా మీదున్న ప్రేమకొద్దీ నన్ను ఇందులో ఇరికించదని...!'' అవును... నాదే తప్పు..

మావయ్యని నేనే బలవంత పెట్టేను...

ఒక్క క్షణం నా కళ్లలోకి చూసి అంది శాంతి... నిలువుగుడ్లేసుకొని చూసింది సుశీలక్క శాంతికేసి...!


తర్వాత నేనే అన్నాను... ''సుశీలక్కా... శాంతికి ఎబార్షన్ చేయించి... పెళ్లి చేయండి ఖర్చులు నేనే భరిస్తాను...'' ఏం మాట్లాడలేదు సుశీలక్క...

ఆ రాత్రి పడుకోబోయే ముందు నా గదిలోకొచ్చింది శాంతి... 'పదిమంది పసిపాపల్ని హత్యచేసిన నేరం కన్నా... ఒకమ్మాయి బలహీనతల్ని క్యాష్ చేసోవడం పెద్ద నేరం... నో హెన్రీ కథలోని మాటల్లాంటివి చెప్తుందనుకున్నా...

''నన్ను మోసం చేశావ్...'' అంటూ ఏడుస్తుందనుకొన్నా...

''నువ్ దుర్మార్గుడివి...'' అని తిడ్తుందనుకొన్నా... ఊహూ..

''మావయ్యా... నువ్ శారీరకంగా చేసిన గాయాన్ని ఎలాగైనా మాన్పుకోవచ్చు... కానీ మానసికంగా చేసిన గాయాన్ని ఏ రకంగా మాన్పుకోవాలో నువ్ చెప్పలేదు... నాకు తెలీదు'' ఇంతే అనేసి వెళ్లిపోయింది.






## నిష్ఠ

పౌరాణిక సినిమాలు తీస్తున్నప్పుడు పవిత్రంగా ఉండడం, మాంసాహారం లాంటివి మానేయడం చేస్తుంటారు ఈ విషయంలో ఎన్టీఆర్‌ని ముఖ్యంగా చెప్పుకోవచ్చు. అలాగే ఎన్నో భక్తిరస పాత్రల్లో నటించిన కె.ఆర్.విజయకూడా ఆయా సినిమాల షూటింగ్ కాలంలో నియమ నిష్ఠలతో ఉంటుంది.

చాలా కాలం తర్వాత ఇప్పుడు తెలుగులో ఓ భక్తిరస చిత్రం నిర్మాణం అవుతోంది.

'శ్రీ ఏడుకొండల స్వామి' అనే సినిమాను ప్రముఖ సంస్థ విజయమాధవి నిర్మిస్తోంది. ఈ చిత్ర నిర్మాత వడ్డే రమేష్ సినిమా పూర్తయ్యే వరకూ నాన్ వెజ్ ముట్టుకోదలుచుకోలేదట.

—బి.వి.జగన్మోహనరావ్

# తెల్ల మచ్చలకు చికిత్స



సంవత్సరముల తరబడి పరిశోధించి పరిశ్రమించి తెల్ల మచ్చల చికిత్స కొరకు అద్వితీయమైన మందును కొనుక్కొనడమైనది. ఇది చాలా చురుకైన మందు, చికిత్స మొదలు పెట్టిన వెంటనే మచ్చల యొక్క రంగులో మార్పు కనిపించును తెల్ల మచ్చల కారణభూతములైన రోగక్రిములను నివారించి, శరీరపు రంగులో కలిపి వేయును, ఒక వేళ మీరు అన్నిచోట్ల, చికిత్సపొంది నిరాశ నిస్పృహ చెందినట్లైతే ఒక సారి మా మందును, పరీక్షించి చూడవలెను, ఎక్కడ ఉన్నవి. వాటి రంగు, వాటి పరిమాణము మరియు పూర్తి వివరములు వ్రాసి సలహా లేదా చికిత్స కొరకు వ్రాయుండి.

**SHYAM AYURVED BHAVAN** (A.W)
**P.O. Katri Sarai (Gaya) PIN : 805 105**

# తెల్ల వెంట్రుకలు మరియు వెంట్రుకలు రాలిపోవుట

జుట్టును డై చెయ్యనవసరం లేదు మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్ల వెంట్రుకలు మామూలు నలుపు రంగులోనికి మారి స్థిరంగా నిలుస్తాయి. జుట్టు రాలిపోకుండా కాపాడి జుట్టు రాలిన ప్రదేశాన కొత్త జుట్టు వస్తుంది. ఇది మెదడును చల్ల పరుస్తుంది, ఒక కోర్సులో 3 ఫైల్స్ ధరరూ 60 పోస్టేజి మరియు ప్యాకింగ్ అదనం.

**SHYAM AYURVED BHAVAN** (A.T)
**P.O. Katri Sarai (Gaya) PIN : 805 105**


# దాంపత్య జీవితాన్ని ఆనందించండి

బాల్యంలో చేసిన పొరపాట్ల వలనగాని దుస్సాంగత్యం వలనగాని దాంపత్య జీవితములో ఆనందంలేని యెడల, జీవితము దు:ఖమయమై నిరాశ చెందిన వారికి, శరీరములో గుప్త రోగములు జీర్ణించిన వారికి గాని; మూత్రంలో ఇంద్రియము వస్తున్న యెడల కలలో స్ఖలనము జరుగుచున్న యెడల గాని, శీఘ్రస్ఖలనము నరముల బలహీనత శిశ్నము యొక్క వంకర నపుంసకత్వము వలన మీరు బాధ పడుచున్న యెడల, ఇంద్రియములో శుక్రకణములు లేకుండినగాని, స్త్రీల కుసుమ వ్యాధుల వలన బిడ్డలు పుట్టకుండిన ఈరోజే మీ పూర్తి వివరములు వ్రాసి నిజమైన ఉచిత చికిత్స కొరకు వ్రాయండి

**General Treatment Rs 175 Necessary Treatment Rs 375/- Special Treatment Rs 675/-**

***Ask for FREE booklet "Jauban-Sanjiban"***

***SHYAM AYURVED BHAVAN (A.G.)***
***P.O. KATRI SARAI (GAYA)***

## స్మగ్లింగ్

ఫారిన్ టూరిస్ట్‌తో మోహన్ బాబు—

"వాచీ కావాలా? మంచి కంపెనీదే. షోగ్గాబావుంటుంది.కావాలా?"

"కావాలి. ఎంత?"

"యాభై చాలు"

"అంతేనా? ఏదీ చూపించు"

"ష్. గట్టిగా అరవద్దు. వా... వింటాడు—" పక్కవాడి చే... చూపిస్తూ చెప్పాడు.

ఇండియాలో స్మగ్లింగ్ గురి... విన్న ఫారినర్ తెల్లబోయాడు ... టనే.

—ఆర...

'హమ్మయ్య...' ఊపిరి పీల్చుకొన్నా. .. చెప్పాపెట్టాకుండానే ఆ ఇంట్లోంచి బయటపడ్డాను...

ఎప్పటికో ... రెండు... మూడు.. సంవత్సరాల తర్వాతనుకొంటా.. శాంతికి పెళ్లయిపోయిందని... వో బాబు కూడా అని తెలిసింది నాకు... ఎవడో పాపం... అమాయకుడు... శాంతి భర్త మీద జాలేసింది... నాకెందుకో అతన్ని చూడాలని ఆతృత పెరిగింది... సంకోచ పడ్తూనే వెళ్లాను శాంతి ఇంటికి... అద్భుతంగా రిసీవ్ చేస్కొన్నారు శాంతి.. మనోహర్‌లు...!

మనోహర్! మాగాణ్ణయిన నాకే అందంగా కన్పించాడు... ఇతగాడికి... శాంతి ఎలా నచ్చిందో...? వెక్కిరింపుగా అనుకున్నాను...! శాంతిపట్ల మనోహర్ ప్రవర్తన... అతను చూపించే ప్రేమ... నన్ను విస్మయంతో ముంచెత్తాయి..! నన్ను వారంరోజుల్దాకా రానీయలేదు వాళ్లు... నేను తెల్లారి వొస్తాననగా సుశీల క్క వొచ్చింది... వొస్తూనే నన్ను చూసి ముఖం చిట్లించింది... "ఏం మళ్లీ ఏం చెయ్యాలని వొచ్చావ్..." ధుమధుమలాడిపోయింది.. "నువ్వూరుకోమ్మా... మావయ్యేదో చూడాలనొస్తే... నువ్వేవిటిలా..." తల్లిని కసురుకొని... "ఏవీ అనుకోకు మావయ్యా..."జాలిగా చూసింది నావేపు... ఆ రోజు సాయంత్రం..

నేనూ మనోహర్ బయటికెళ్లాం... వెళ్తాంటే దారిలో కన్పించాడు ఒక ముసలాడు... ఒక కాలు లేదు... మోకాలి మీద దోక్కుంటూ ఫుట్‌పాత్ మీద కన్పించాడు... నాకెందుకో మనోహర్‌ని ఏడిపించాలనిపించింది...

'పాపం' అన్నానావేపు చూస్తూ...

'ఏవిటి పాపం... అయినా...' ప్రశ్నించాడు మనోహర్...

"అదే ముసలాణ్ణి చూస్తే కా... ..."

"భలేవారే... ఎందుకేవిటి... అవిటివాడు... మనలా వద... అసహ్యజంగా జాలేస్తుంది .వాకాళ్ళూ... చెవ్‌లు లేని వాళ్లని చూ... "

"వాళ్ళైతే జాలెయ్యరు..." ... అన్నాడు మనోహర్...

"మరి..."

"చాలామంది మనుషుంకన్నా... ళ్లే నయం అన్పిస్తుంది... అసలు ... ల్సింది వాళ్లని చూసి కాదు... మా...గా అవిటితనం ఉన్నవాళ్లని ... బాధపడాలి మనం... మనస్సు ... ఉన్నవాడే నిజమైన అవిటివాడు... ... టప్పుడు వీళ్లని చూసి జాలిపడ్డం ... కూ...? సూటిగా ప్రశ్నించాడు మ...ర్...

అతని అంతరంగం అర్థం ... అవనట్టుగా ఉంది నాకు... వా... నమొచ్చి అడిగాను శాంతిని ఏ... నే... "నా గురించి అదే,.. మన ... చెప్పావా... మనోహర్‌కి..."

"చెప్పాను... ఏం...?"

"ఏం లేదూ... ఏవి ... తెల్సింతర్వాత..."

"పిచ్చి మావయ్యా... ... నిజం తెల్సా...? పీడవరుకున్నా... నువ్ మిగిల్చిన మచ్చ..." కొ... చూపిస్తూ అంది శాంతి... ... లేక—

ఆ రాత్రే చెప్పాపెట్టాకుండా ... నాను ఆ ఇంట్లోంచి....